| | | | |
|---|---|---|---|
| Published Date: | 18 Jul 2018 | Publication: | Namasthe Telangana (Telugu) |
| Edition: | Hyderabad | Page No: | 18 |
| MAV/CCM: | 50000/12.5 | Circulation: | 262588 |

# టీసీఎస్ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: దేశ వ్యాప్తంగా టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) అతిపెద్ద క్విజ్ పోటీలు నిర్వహించేందుకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగానే ఆగస్టు 1వ తేదీన హైదరాబాద్ నగరంలోని భారతీయ విద్యాభవన్, కింగ్‌కోఠీ రోడ్ బషీర్‌బాగ్‌లో నిర్వహించనున్నట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్విజ్ పోటీలకు 8 నుంచి 12వ తరగతి విద్యార్థులు మాత్రమే అర్హులని వివరించారు. ఇద్దరు సభ్యులతో కూడిన 10 గ్రూపులను పంపవచ్చునని తెలిపారు. ఇందుకోసం ఎలాంటి ఎంట్రీ ఫీజు లేదు. ఆసక్తిగల విద్యార్థులు ఈనెల 25వ తేదీలోపు తమ వివరాలను క్విజ్ సమన్వయకర్త, టీసీఎస్ ఐటీ విజ్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, సాఫ్ట్‌వేరు యూనిట్స్, మదుపూర్ అడ్రస్‌కును సంప్రదించాలని తెలిపారు. మరిన్ని వివరాల కోసం ఈమెయిల్ nimesh.varma@tcs.com, ఫోన్ నంబర్‌ను 9705391007 సంప్రదించాలని సూచించారు. www.tcsitwiz.com వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలు పొందుపర్చినట్లు తెలిపారు.

1/1 Back To Index